తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం
29 జూన్ 2026

పేజీలు : 8

## వానమ్మా.. ఎక్కడున్నావ్..?

- జాడ లేని వానలు.. దుక్కిలోనే విత్తనాలు
- మొలకెత్తని పత్తి, మొక్కజొన్న, సోయా
- ఆకాశం వైపు ఆశగా రైతుల చూపు..
- పెరుగుతున్న ఆందోళన



**సదాశివనగర్, జూన్ 28 (జనంసాక్షి)** వానాకాలం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తొలకరి జల్లులతో దుక్కులు దున్ని, అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు పత్తి, మొక్కజొన్న, సోయా విత్తనాలను భూమిలో వేశారు. అయితే ఆ తర్వాత వర్షాలు పూర్తిగా ముఖం చాటేయడంతో దుక్కిలో పడిన విత్తనాలు మొలకెత్తక నేలలోనే ఉండిపోయాయి.

వానలు కురవకపోవడంతో భూమిలో తేమ పూర్తిగా తగ్గిపోయి, వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్ దుక్కులు, కూలీల ఖర్చులతో వేల రూపాయలు వెచ్చించిన రైతులు ఇప్పుడు మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి తిరిగి విత్తాల్సిన పరిస్థితి వస్తుందేమోనని భయాందోళన చెందుతున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న, సోయా పొలాలు మొలకలు లేక వెలవెలబోతున్నాయి. కొంతమంది రైతులు వర్షం కోసం ఎదురుచూస్తుండగా, మరికొందరు ఇప్పటికే వేసిన విత్తనాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు మరికొన్ని రోజులు ఆలస్యమైతే ఈ ఖరీఫ్ సీజన్ పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులంతా ఉదయం, సాయంత్రం ఆకాశం వైపు ఆశగా చూస్తూ ఒక్క వాన కోసం ఎదురుచూస్తున్నారు. వాతావరణంలో మేఘాలు కనిపించినా వర్షం మాత్రం కురవకపోవడం రైతులను మరింత నిరాశకు గురిచేస్తోంది. ప్రకృతిపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు ఈ పరిస్థితి తీవ్ర మనోవేదన కలిగిస్తోంది. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న అన్నదాతలు మరింత ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

**మరో రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ పంపిణీ**

**పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి);** పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పోలియో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పల్స్ పోలియో ప్రత్యేక శిబిరం పెట్టి వ్యాక్సిన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. పోలియో రహిత దేశమని,0 నుంచి 5 ఏండ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశం అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. పిల్లలు వ్యాక్సిన్ వేసుకుంటే భవిష్యత్తు లో కూడా పోలియో బారి నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేండ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ **మిగతా 2లో**

## రెండు చుక్కలు చిన్నారుల బంగారు భవిష్యత్తు



**శంకరపట్నం జూన్ 28 జనం సాక్షి** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం శంకరపట్నం మండలంలో విస్తృతంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల వైద్యాధికారి డాక్టర్ గోట్టే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని పూర్తిస్థాయిలో పోలియో రహితంగా నిలబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పిల్లలు గతంలో పోలియో చుక్కలు వేసుకున్నప్పటికీ, ఈ ప్రత్యేక కార్యక్రమంలో మరోసారి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వ్యాధి శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదం ఉన్నందున, ఒక్క చిన్నారిని కూడా మినహాయించకుండా ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి తల్లిదండ్రి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన జాయింట్ డైరెక్టర్ సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి) :** పే అండ్ అకౌంట్స్ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేశ్వర రాజు ఈ నెల పదవీ విరమణ పొందనున్న సందర్భంగా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ భవనంలో ఉద్యోగులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, అలాగే వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులు హాజరై ఎం. వెంకటేశ్వర రాజును మెమెంటోలు, పుష్పగుచ్ఛాలు, గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొంకురి శంకర్ హాజరై పదవీ విరమణ పొందుతున్న అధికారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమైన



ప్రక్రియ అయినప్పటికీ, విధి నిర్వహణలో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో దాదాపు మూడు సంవత్సరాలపాటు జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసిన ఎం. వెంకటేశ్వర రాజు ఉద్యోగుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.

కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగుల పట్ల ఎం. వెంకటేశ్వర రాజు చూపిన ఆప్యాయత, అందరికీ అందుబాటులో ఉండే తీరు, పరిపాలనలో నిష్పక్షపాత వైఖరి ఆదర్శప్రాయమని అన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఆయన అందించిన సహకారం ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు ఎం. వెంకటేశ్వర రాజును గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, టీఎన్జీవో నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ మహేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, హరికృష్ణ, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగారపు రమేష్, పోలు కిషన్, హస్గర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, సుధాకర్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, రమేష్ తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుందరగిరి పాలకేంద్రం అధ్యక్షుడిగా పిట్టల తిరుపతి మూడోసారి ఎన్నిక...

**చిగురుమామిడి జూన్ 28(జనంసాక్షి):**



మండలంలోని కరీంనగర్ డెయిరీ సుందరగిరి అధ్యక్షుడిగా మరోసారి పిట్టల తిరుపతి ఎన్నికయ్యారు.పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన తరువాత అధ్యక్షులుగా మూడవసారి పిట్టల తిరుపతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షుడితోపాటు ఇద్దరు నూతన డైరెక్టర్లుగా పత్తేం రమేష్,మెడబోయిన తిరుపతిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ చింతపూల నాగయ్య,సూపర్ వైజర్లు అప్పాల మల్లయ్య,సీత రవి,డైరెక్టర్లు గందే రమేష్,గందే శ్రీనివాస్,గండికోట చిన్నశ్రీనివాస్,బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరి శ్రీనివాస్, ఎనగందుల శారద,పాలకేంద్రం కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్, గంగరాజు,రాజకుమార్,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

జిల్లా వ్యాప్తంగా 393 బూత్ లు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించామని వివరించారు.విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ప్రచారం, వైద్య ఆరోగ్య శాఖ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని రద్దీ ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు.మరో రెండు రోజులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని,దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.ఆరోగ్యంగా ఉన్న పిల్లలు చదువు, ఆటల్లో రాణిస్తారని,వారి బంగారు భవితకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ఓ ఏంజెలాక్రైస్ట్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలని బిఆర్ఎస్ నాయకులు ధర్నా

**జనంసాక్షి గంగాధర మండలం:**

యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు సులభంగా యూరియాను అందించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు అనంతరం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా యాప్ పెట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు యాప్ లో యూరియా బస్తాలు బుక్ చేసుకోలేక ఏ షాపులో బస్తాలు ఉన్నాయో తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతును రాజుగా చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు రైతు బందు వేయకుండా రైతు భీమా ప్రీమియం చెల్లించకుండా రైతులను ఆగమాగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కరభూజ తిరుపతి గౌడ్,కంకణాల విజేందర్ రెడ్డి,వేముల దామోదర్,రామిడి సురేందర్,చిలుముల సుధాకర్, సాగి మహిపాల్ రావు,ఎండి నజీర్ హుస్సేన్,శ్రీమల్ల మేఘరాజ్,మడ్లపెల్లి గంగాధర్,వడ్లూరి ఆదిమల్లు,ముక్కెర మల్లేశం,పంజాల అంజన్న.సామంతుల శ్రీనివాస్,మామిడి అఖిల్, బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి,సముద్రాల అజయ్,దోమకొండ మల్లన్న,గడ్డం స్వామి,రాసురి మల్లేశం, పొట్టాల కనుకన్న,పొన్నం పర్శరాంలు మరియు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలో 98 శాతం పల్స్ పోలియోడాక్టర్ మౌనిక

మల్యాల జూన్ 28 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి పరిశీలకుడు డాక్టర్ ప్రభుకిరణ్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

3,925 మంది చిన్నారులకు 3,845 టీకాలు వేయించుకున్నారు 98 శాతం పిల్లలకు టీకాలు వేసినట్లుగా వైద్యాధికారులు తెలిపారు.

మొత్తం వ్యాక్సినేషన్ కేంద్రాలు 22రూట్లు 2,మొబైల్ టీమ్స్ (సంచార బృందాలు) 1ప్రతి టీమ్‌లో నలుగురు వ్యాక్సినేటర్లు చొప్పున విధులు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నరేంద్ర,హెల్త్ సూపర్వైజర్ మురళి,మరియు పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిప్పన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా కర్రకు అవమానం

**28 జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్**

జగిత్యాల జిల్లాలోని తిప్పన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా కర్ర ఉపయోగం లేని ప్రదేశంలో ఉండడంతో దేశభక్తులు, ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పలు కర్రలు, బోరింగ్ రిపేరు సామాగ్రి, షెడ్ నెట్ వల, బెంచ్, నిచ్చెన, తదితర సామాగ్రి అందు జాతీయ జెండా కర్ర క్రింద ఉండడంతో అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించాలని ముక్తకంఠంతో జిల్లా వాసులు కోరుచున్నారు.






## కొత్తపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిలుపుదల కోసం మహిళల రాస్తారోకో

**కొత్తపల్లి, జూన్ 28, ( జనం సాక్షి)**

కొత్తపల్లి మండల కేంద్రంలో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మహిళలు రాస్తారోకో నిర్వహించారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత?చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిరసనకారులు మాట్లాడుతూ, 2025 జూలైలో రీజినల్ మేనేజర్ (ఆర్‌ఎం) కొత్తపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిపేలా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, డ్రైవర్లు, కండక్టర్లు వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆర్‌ఎం ఆదేశాలను తక్షణమే అమలు చేసి కొత్తపల్లి బస్టాప్ వద్ద అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులను తప్పనిసరిగా ఆపాలని డిమాండ్ చేశారు. ఆదివారం చేపట్టిన రాస్తారోకోతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు రాస్తారోకోను విరమించారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**జమ్మికుంట, జూన్ 28 (జనం సాక్షి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన క్లాక్ టవర్ సర్కిల్ వద్ద బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ మాజీ భారత తొమ్మిదవ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలనుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని టీవీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన స్ఫూర్తితో దేశంలో అనేకమైన సంస్కరణలు వచ్చాయని కొనియాడారు.ఈ ప్రాంతానికి చెందిన నాయకులు భారతదేశ ప్రధాని కావడం గర్వకారణం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ కార్య నిర్వాహక సభ్యులు సాయిని రవి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి లింగంపల్లి లింగారావు,కౌన్సిలర్లు చందరాజు,యాట్ల సునీత, అశోక్ మాచర్ల రాజు,ఎగిత అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య, దిడ్డి రామ్మోహన్, ఎగ్గని శ్రీనివాస్, నాయకులు కుతాడి తిరుపతి, పాతకాల అనిల్, పిట్టల రమేష్, దొడ్డ శ్రీకాంత్, మైస రమేష్, గుర్రం ప్రవీణ్ కుమార్, రాకేష్, కుమ్మరి శ్యామ్, విన్ను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు..

**గంభీరావుపేట జూన్ 28(జనం సాక్షి);**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన సందర్భంగా రేవంత్ మిత్ర మండలి ప్రెసిడెంట్ గూడ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గంబీరావుపేట మా అభాగ్యుల వృద్ధాశ్రమం లో వృద్దులకు పండు, బ్రేడ్లు, పాలు అందించారు. విజయ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని రాజకీయ లో ఇంక ఉన్నత స్తాయిలో ఉండాలని అన్నారు అయన వెంట గంబీరావుపేట సర్పంచ్ మల్లగారి పద్మ – నర్సా గౌడ్, కాంగ్రెస్ నాయకులు, అక్కపల్లి బాలయ్య, రాజశేఖర్, రమేష్, ప్రవీణ్, వంశీ, నాంపల్లి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## నూతన తాసిల్దార్ భవనానికి నిధులు మంజూరు పట్ల హర్షం

### ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**రుద్రంగి జూన్ 28 (జనంసాక్షి)**
రుద్రంగి మండలానికి నూతన తహశీల్దార్ భావన నిర్మాణం కోసం 2 కోట్ల 25 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు మాట్లాడుతూ... భూ భారతి ప్రారంభోత్సవ సందర్భంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రుద్రంగికి రావడం జరిగిందని అట్టి సమయంలో ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ తహశీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో ఉందని మంత్రికి తెలుపగ పక్క భవనానికి నిధులు ఇస్తామని చెప్పిన విదంగా ఈ రోజు నిధులు మంజూరు చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశామని అన్నారు. పది సంవత్సరాలు ఏమ్మార్వో ఆఫీస్ అద్దె భవనంలో ఉందని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధి, సొంత ఊరు రుద్రంగి అభివృద్ధికి ఎన్నో కోట్ల నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని అలాగే పోలీస్టేషన్ భావన నిర్మాణానికి భూమి



పూజ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. అభివృద్ధి చేసే నాయకుడికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామస్థాయిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

**రామగిరి జనం సాక్షి :**





రత్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొని చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం తో పాటు, తల్లిదండ్రులకు పోలియో నివారణ, పూర్తి టీకాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టామని వైద్య అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు తమ పిల్లలకు అన్ని టీకాలను సకాలంలో వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని వైద్య అధికారులు విజ్ఞప్తి చేశారు.



## పోలియో చుక్కల ప్రోగ్రాంలో పాల్గొన్న మాజీ మార్క్ఫెడు చైర్మన్ బాపూరెడ్డి

**కథలాపూర్ జూన్ 28 ( జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సింధుజ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో లో భాగంగా ఐదు సంవత్సరాల పిల్లలకి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. మరియు మండలంలోని 19 గ్రామాల గ్రామపంచాయతీలో సర్పంచులు గ్రామంలోని ఐదు సంవత్సరాల పిల్లలకి పోలియో చుక్కలు వేయడం జరిగింది రెండు చుక్కలు పిల్లల నిండు జీవితానికి చాలా ముఖ్యమని పిల్లల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. భూషణరావుపేట్ గ్రామంలో రాష్ట్ర మాజీ మార్క్ పేడ్ చైర్మన్ బాపురెడ్డి, సర్పంచి బద్ధం మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్ గంగా పోశయ్య మరియు వార్డ్ మెంబర్లు, గంగ భవాని ఆశా వర్కర్లు పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## నిండు జీవితానికి రెండు చుక్కలు..

## 10వ వార్డు మెంబర్ అక్క పెల్లి లత..

గంభీరావుపేట జూన్ 28(జనం సాక్షి)
పోలియో రహిత సమాజం నిర్మాణం కొరకు నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో మందును అందించిన వార్డు మెంబరు అక్క పెల్లి లతా, అంగన్వాడి టీచర్లు భాగ్య, రాధా , ఆశాలు విజయ, లహరి చేతుల మీద గా ఆదివారం రోజు గాంధీ స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఆశా విజయ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోదియో చుక్కలు వేయించాలని కోరారు, అంగన్వాడి టీచర్ భాగ్య మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్విని చేసుకొని ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.





## సాతారం లో పల్స్ పోలియో కార్యక్రమం

**మల్లాపూర్, జూన్ 28(జనంసాక్షి)**
మండల మండలంలోని సాతారం గ్రామంలో పాత గ్రామపంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం గ్రామ సర్పంచ్ పోతవేరి నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో వ్యాధి రాకుండా నిరోధించడానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక బృహత్తర కార్యక్రమమే "పల్స్ పోలియో". పోలియో అనేది ఒక అంటువ్యాధి, ఇది ప్రధానంగా చిన్నారులపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల నరాల బలహీనత, పక్షవాతం, జీవితాంతం వైకల్యం మరియు మరణం సంభవించే అవకాశాలు ఉన్నాయని, పిల్లలకు క్రమం తప్పకుండా పల్స్ పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా వారి శరీరంలో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది అని అన్నారు. అలాగే ఈరోజు 190 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ కోఆప్షన్ సభ్యులు బొడ్డు రాజేష్,ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్లు, పద్మ లతా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల వలకు చిక్కిన 15 కిలోల భారీ చేప.

**మల్లాపూర్,జూన్28(జనంసాక్షి)**



మల్లాపూర్ మండల కేంద్రం శివారులోని పెద్ద చెరువు లో ఆదివారం చేపల వేట కు వెళ్లిన మత్స్యకారులకు 15 కిలోల భారీ చేప చిక్కింది. వారి కథనం మేరకు గత రెండు, మూడేళ్ళుగా పెద్ద చెరువులో నీరు ఎక్కువగా ఉన్నందున చేపలను పెట్టలేదని, అందుకే చేపలు 5 నుంచి 15 కిలోల వరకు పెరిగాయని తెలిపారు. ఈ రోజు స్థానిక మత్స్యకారులు(గంగపుత్రులు) చేపలు పట్టేందుకు వల వేయగా, 15 కిలోల భారీ చేప చిక్కిందని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఎల్ల ఆశాలు, కార్యదర్శి న్యావనంది నికేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు న్యావనంది నడిపి నర్సయ్య, ఎల్ల చిన్న దేవయ్య, గంగాధర్, సురేష్, పెద్దిరెడ్డి, గంగారాం, పల్లికొండ నర్సయ్య, లక్ష్మీనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు..

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో



**చిగురుమామిడి జూన్ 28(జనంసాక్షి):**
తెలంగాణ ముద్దుబిడ్డ, భారతరత్న, మాజీప్రధాన మంత్రి,బహుముఖ ప్రజ్ఞాశాలి,దూరదృష్టి గల మహానేత పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందే సురేష్ మాట్లాడుతూ యువత పీవీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతర అధ్యయనం, క్రమ శిక్షణ, దేశభక్తి, ప్రజాసేవ పట్ల అంకితభావం తో ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించ వచ్చని ఆయన జీవితం మనకు నేర్పుతోంద న్నారు. పీవీ నరసింహారావు ఆశయాలు, విలువలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతన్నారు. ఆయన చూపిన అభివృద్ధి, సంస్కరణలు, సమర్థవంతమైన పాలన మార్గంలో తెలంగాణ నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏఎంసి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సంబారి బాబు,మాజీజిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజుకుమార్,వివిధ గ్రామాల సర్పంచ్ లు కాటం సంపత్ రెడ్డి,అల్లెపు సంపత్,గుళ్ళ రజిత రాజు,గోగురి లక్ష్మి మురారి రెడ్డి,ఉప సర్పంచ్ బొట్ల శ్రీను,జిల్లా యువజన నాయకులు బోయిని నరేష్,మిట్టపెల్లి ఆదర్శ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్,మండల సీనియర్ నాయకులు పుల లచ్చిరెడ్డి,దోమ తిరుపతి రెడ్డి,దోమ నరసింహ రెడ్డి బాలకృష్ణ చారి,పోలు శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్,పీచు మల్లారెడ్డి,కురెళ్ళ కిషోర్,పీచు రాజిరెడ్డి,పిచా రాజీ రెడ్డి, మహాదేవుని నరసింహులు, నేరెళ్ళ రమేష్,చంద్ర శేఖర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎన్యుమరేషన్ ఫార్మ్ స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్ జూన్ 28( జనం సాక్షి)
ఓటర్ సువర్ణ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో నామాపూర్ గ్రామర్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి. ఎన్యుమరేషన్ ఫార్మ్ ను బి ఎల్ ఓ భాగ్యలక్ష్మి చేతుల మీదికి తీసుకొని పూర్తిస్థాయిలో పరిశీలించి ఆ యొక్క పామును కుటుంబ సభ్యులకు అందించి ఫారం త్వరలోనే మీకు అందిస్తామని. అధికారులకు సహకరించి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి ఒక్కరూ బిఎల్ఓ లకు సహకరించి మీ ఓటును మీరు కాపాడుకునే బాధ్యత మీపై ఉంది. ఏదన్నా చేర్పు మార్పులు ఉంటే అధికారులకు తెలియజేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు ఓటును మళ్లీ ఏసి అవకాశం మీపై ఉంది నిర్ణయించేది కూడా మీరే. ప్రతి గ్రామంలో బిఎల్ఓ లకు సహకరించాలని మండల ప్రజలను కోరారు కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆత్మ చైర్మన్ కొండయ్య రాజు రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ రామ్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకం



ఎడపల్లి, జూన్ 28 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు గంగా జలంతో జలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు కందకుర్తిలోని గోదావరి నీటి నుండి గంగా జలాలను తీసుకుని వచ్చి గ్రామంలోని ప్రతీ దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, ఉప సర్పంచ్ స్వామి, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు గాంధారి హనుమంతు రెడ్డి, కృష్ణారెడ్డి, ఐటి సాయరెడ్డి, ఎండి ఎజాజ్, నీలం నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, భరత్, కొండ మోహన్, కొండ సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టి, గోరేమియా, సంజయ్, మెట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ధర్మారంలో..**
అలాగే మండలంలోని ధర్మారం గ్రామంలో సైతం గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి దేవత భక్తులకు గంగాజలం నుండి తీసుకొని వచ్చిన నీటితో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందు కిషన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

మల్యాల జూన్ 28 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద ఆదివారం కాంగ్రెస్ నాయకులు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శనిగారం తిరుపతి,ఉప సర్పంచ్ లు వినయ్, ముత్యం రెడ్డి,నాయకులు లక్ష్మణ్,రవి,వెంకన్న, రమేష్, హరినాథ్,లక్ష్మణ్,సంజీవ్, సల్మాన్,రవి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు..

### ఆరోగ్య అయిజకు బంగారు బాట

ముస్తాబాద్ జూన్ 28 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామ సర్పంచ్ మేంగని శ్రీనివాస్ నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ప్రారంభించి, 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ.పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితం చేయవచ్చు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా అందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అఫీజ, ఏఎన్ఎం, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గం, కారోబర్ శ్రీనివాస్, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాడి జమాల్పూర్ గ్రామంలో ఘనంగా బీరప్ప పండుగ



బోధన్, జూన్ 28 (జనంసాక్షి)
సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామంలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని బీరప్ప దేవుడికి డప్పు వైద్యాలతో పెద్ద ఎత్తున మహిళలతో వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. దేవుడికి పూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని దేవుడికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలో పిల్లలు , పెద్దలు మరియు కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలోపల్స్ పోలియో కార్యక్రమం





మల్లాపూర్ జూన్28 (జనంసాక్షి)
పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా ఈరోజు పుట్టిన పిల్లలనుంచి ఐదు సంవత్సరాల పిల్లలందరికి కూడా రెండు పోలియో చుక్కలు డాక్టర్ వాహిని వైద్యాధికారి, సర్పంచ్ చుట్టాల లక్ష్మణ్ మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , అలాగే ఆరోగ్యయ కేంద్రంఆధ్వర్యంలో 32 బూతులు ద్వారా అలాగే మండలంలోని ఇటుక బట్టీలు స్టోన్ క్రషర్లు పౌల్ట్రీ ఫార్మ్స్ రైస్ మిల్లులు అన్నీ కలిపి అందులో ఉన్న పిల్లలందరినీ ఆదివారం ఈరోజు4970 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగినది తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి,వార్డు సభ్యులు ముష్కురి రమేష్,ముత్యాల గంగా రాజం,కొంపెల్లి రాకేష్,భుక్యా శేఖర్ మాజీ ఎం.పీ.టీ.సీ మొరపు గంగా రాజం,మొరపు లక్ష్మి,అల్లె లత,కదుర్క లక్ష్మి, ఏనుగు లక్ష్మి,లీలా రాణి,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి రామ్మోహన్ సి హెచ్ ఓవిజయ,సూపర్వైజర్ శకుంతల సూపర్వైజర్,మహేశ్వరి ఫార్మసీ ఆఫీసర్ సుమలత నర్సింగ్ ఆఫీసర్ఉమాదేవి ల్యాబ్ టెక్నీషియన్శ్రీనివాస్ రూట్ సూపర్వైజర్ రవీందర్ రూట్ సూపర్వైజర్కృష్ణారావు రూట్ సూపర్వైజర్ఆశాలు, ఏఎన్ఎమ్స్, ఎం ఎల్ హెచ్ పి ఎస్ పాల్గొన్నారు.



## అకాల వర్షంతో అన్నదాతలో ఆనందం..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనంసాక్షి).
మృగశిర కార్తిలో రైతన్నలు దుక్కులు దున్ని విత్తనాలు పెట్టినప్పటికీ వరుణదేవుడు కరుణించకపోవడంతో విత్తనాలు ఎండిపోయాయి. ఆరుద్ర కార్తిలో కూడా రైతన్నలు మరోమారు విత్తనాలు పెట్టిన వరణదేవుడు కరుణించకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే నెలరోజులపాటు వర్షంలు కురువకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నా క్రమంలో వరుణదేవుడు కరుణించడంతో రైతన్నలో ఆశలు చిగురేత్తాయి.

## బోధన్ పట్టణంలో కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు



బోధన్, జూన్ 28 ( జనంసాక్షి ) :
వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆదివారం బోధన్ పట్టణ శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మహలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాల మధ్య మహిళలు, సంఘ సభ్యులు పోస్ట్ ఆఫీస్ నుండి ఊరేగింపుగా వెళ్లి పోలీస్ స్టేషన్ వద్ద గల మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి గంగాధర్ మరియు సంఘం సభ్యులు సతీష్, నవీన్, లక్ష్మణ్, రవి, నరేష్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియోలో పాల్గొన్న బోధన్ ఆర్డీవో విజయ కుమారి

బోధన్, జూన్ 28 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి పాల్గొని చిన్నారులకు చుక్కల మందును వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కల మందును వేయించాలని ఆమె స్పష్టం చెప్పారు. బోధన్ డివిజన్ లోని అన్ని ఆసుపత్రులతో పాటు ప్రధాన ప్రాంతాలలో బస్టాండు పరిసరాలలో సైతం పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో విజయ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ కమిషనర్ జాదవ కృష్ణ, ఉప వైద్య అధికారిని డాక్టర్ దివ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాషా, పాపులూరి నాగవేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపెద్దమ్మ తల్లి విగ్రహాలకు ఘనంగా ధాన్యధివాసం ఫల పుష్ప శయ్యాధివాసం

○ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరుకానున్న మంత్రి పొన్నం..

○ జాతరకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్న ముదిరాజ్ లు

**చిగురుమామిడి జూన్ 28(జనంసాక్షి):**



చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగే పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అదివారం శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో ఆకవరం మఠం శివప్రసాద్ చేతుల మీదిగా పెద్ద ఎత్తున నిత్యహోమం,నిత్యపూజ,ధన్య దివాసం,ఫల పుష్ప శాయ్యాధివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ధాన్యధివాసంలో విగ్రహ ప్రతిష్ఠకు లేదా పూజా మహోత్సవాలకు ముందు విగ్రహాలను పవిత్రమైన ధాన్యంలో పూజించే ప్రక్రియ అని దీనివల్ల విగ్రహాలకు నూతన శక్తి చేకూరుతుందని భక్తులు చెబుతున్నారు.మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ నేల 29న సోమవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట,జులై 1న పెద్దమ్మ తల్లికి బోనాలు,జూలై 2న అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమంతో శ్రీపెద్దమ్మ తల్లి జాతర ముగుస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు, మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశు రాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్, మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి, చెరుకు రమేష్,పొగాకుల సదానందం, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లాముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ శివారులోనీ 617 సర్వే నెంబర్ లోనీ ఉన్నటువంటి ఎర్ర మట్టి నీ గత కొంత కాలంగా అక్రమంగా తోడుకుంటూన్నారనీ తీర్థాల కొమురెల్లి ఆదివారం ప్రకటన లో పేర్కొన్నారు. ఆ మట్టిని 617 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేస్తూ గుట్టను చదును చేస్తూ ప్రభుత్వ భూముని ఆక్రమించు కునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. గుట్టను అక్రమంగా తోడుతున్నారనీ తెలిపారు. ఖాళీ అయిన గుట్టను భూకబ్జా దారులు భూమి ని కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారనీ తెలిపారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలను చెల్లించకుండా ప్రకృతిని ధ్వంసం చేస్తూ ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను లూటి చేస్తున్నారనీ అన్నారు. భూ కబ్జాదారులు ట్రాక్టర్ల లో నింపిన మట్టి ట్రిప్పు లను సైతం అమ్ముకుంటూ వేలాది రూపాయలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్, జిల్లా పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను, పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడాలని కోరారు. గ్రామ పంచాయితి పరిధిలోని మానేరు నుండి అక్రమంగా ఇసుకను సైతం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రకృతి సంపద దోపిడీ చేస్తూ ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారు ఈ సందర్భంగా తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు

**ముస్తాబాద్ జూన్ 28 (జనం సాక్షి)**



కనబడని దేవుడు అడుగుతే కాదనని దేవుడు చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే వందలాది మంది నిరుపేదలకు. విద్యార్థులకు వృద్ధులకు .తల్లిదండ్రులు లేని పిల్లలకు .ఆర్థిక సాయం అందిస్తూ, నిరుపేదలకు దుస్తులు చలికాలం వస్తే దుప్పట్లు బియ్యం పుస్తె మట్టలు చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల ఆర్థిక సాయం అందిస్తున్న దేవుని రూపంలో కనబడుతున్న చిట్లేని మాధవి వెంకటేశ్వరరావు పిలిస్తే పలికే దేవుడు, కొత్తపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద మాదిగ కులానికి చెందిన గడ్డం రాజు గత 15 రోజుల క్రితం మృతి చెందడంతో ఆ యొక్క కుటుంబం సమస్యలను చిట్లిని శ్రీనివాసరావు తెలపడంతో వెంటనే స్పందించి నిత్యావసర సరుకులు అందించి వారి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. నిరుపేద చిన్నారులకు ఆర్థిక సాయం అందిస్తూ. ఆ యొక్క కుటుంబం ఆ యొక్క దేవునికి చేతులెత్తి నమస్కారం చేసి వేడుకుంటున్నారు.



## మాజీ ఎంపీపీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, ( జనంసాక్షి ) :**

అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వగ్రామం కమాన్ పూర్ కు వచ్చిన ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఆదివారహ దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్, అంబీరు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, ముస్తాక్, తీగల రాజయ్య, చిన్న రావు, మల్యాల మహేష్ గౌడ్,మహమ్మద్ యూసుఫ్,చాట్ల రాయమల్లు, సయ్యద్ ఇక్బాల్, కొంతనీ శ్రీనివాస్, కుక్క రవీందర్, కుక్క సతీష్,మెహరాజ్ ఖాన్, చాట్ల గట్టయ్య,సయ్యద్ నజీబ్, గుంజపడుగు రవీందర్, కుక్క చంద్ర మొగిలి, గెల్లు లింగయ్య, మల్యాల చిన్న తిరుపతి, గుల్గాం ప్రసాద్, పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సభకు తరలివెళ్లిన ఉద్యమకారులు

**మంథని, (జనంసాక్షి) :**

తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో జూన్ 28న హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద నిర్వహిస్తున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సభలో పాల్గొనడానికి మంథని నుండి తెలంగాణ ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం మంథని లోని అంబేద్కర్ చౌరస్తా లో ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్.కావటి సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ తక్షణమే స్పందించి కాలయాపన లేకుండా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు, గౌరవం మరియు సరైన భృతి కల్పించాలనే డిమాండ్ తో ఈ సభను నిర్వహిస్తున్నామని ఉద్యమకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఉద్యమకారులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో పలువురు ఉద్యమ నాయకులు, ప్రతినిధులు పాల్గొని ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సభకు తరలివెల్లిన ఉద్యమకారులు తోకల మల్లేష్, మిరాల రాంరెడ్డి, సాదుల శ్రీను, కాసిపేట మల్లేష్, ముజీబ్, మధుకర్ రెడ్డి, కోరవేన కుమార్,అరెల్లి సురేందర్,ముత్తినేని నరేష్, తిరుపతి,రవి, నాగరాజు,శ్రీనివాస్ లు తరలివెళ్లారు.

## మల్లారెడ్డిపేటలో సామూహిక శ్రమదానం

○స్వచ్ఛ భారత్‌కు గ్రామస్తుల బాట ○పాల్గొన్న గ్రామ సర్పంచ్ మహేష్..

**గంభీరావుపేట జూన్ 28(జనం సాక్షి);**



పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజం అనే నినాదంతో మల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు ముందుకు కదిలారు. స్వయంగా తమ ఇంటి ముందున్న వీధులను, మురుగు కాలువలను వారే శుభ్రం చేసుకుని ఆదర్శంగా నిలిచారు.ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయాన్నే చేతిలో ఊడ్చే చీపుర్లు, పారలు పట్టుకుని వీధుల్లోకి వచ్చిన ప్రజలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామస్తుల ఈ కృషితో మల్లారెడ్డిపేటలోని ప్రధాన వీధులన్నీ సరికొత్తగా మారాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ, పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దినారు ?గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. గ్రామ సర్పంచ్ తో పాటు అందరూ కలిసి శ్రమిస్తేనే మన గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపడతాం అని గ్రామస్తులు ఉత్సాహంగా తెలిపారు.

## తప్పనిసరి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

### కౌన్సిలర్, దూడం రజని

**సిరిసిల్ల టౌన్ జూన్ 28 (జనంసాక్షి)**



పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని 6వ వార్డు కౌన్సిలర్ దూడం రజని అన్నారు. సిరిసిల్లలోని నెహ్రూ నగర్ 6వ వార్డులో పల్స్ పోలియో కేంద్రం ను ఆమె ప్రారంభించారు. అనంతరం దూడం రజని మాట్లాడుతూ ఎలాంటి అపోహలకు పోకుండా తప్పనిసరిగా అర్హులైన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న చిన్నారి నిధిశ్రీని అభినందించిన ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్, జూన్ 28 ( జనం సాక్షి)**
ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్?2026లో స్థానం సంపాదించిన కరీంనగర్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి బొబ్బిలి నిధిశ్రీ పటేల్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అభినందించారు.కరీంనగర్ నగరంలోని మంకమ్మతోటకు చెందిన బి. రాజేంద్ర ప్రసాద్, ప్రత్యూష దంపతుల కుమార్తె నిధిశ్రీ పటేల్ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో మొదటి తరగతి చదువుతోంది. చిన్న వయసులోనే తైక్వాండోపై ఆసక్తి పెంచుకున్న నిధిశ్రీ నాలుగేళ్ల వయసులోనే శిక్షణ ప్రారంభించింది. సాధన ప్రారంభించిన కొద్ది నెలల్లోనే తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించి తన ప్రతిభను చాటుకుంది.ఇటీవల ఒక నిమిషంలో 112 తైక్వాండో కిక్స్ ప్రదర్శించిన వీడియోను మే 27న ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపగా, జూన్ 3న ఆమె పేరును రికార్డ్స్‌లో నమోదు చేసినట్లు నిర్వాహకులు ధృవీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఇంత చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరుస్తున్న నిధిశ్రీ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ నలువాల పుష్పలత?రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ‘అన్న అక్క’ ఇంటర్న్‌షిప్- ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు

గన్నేరువరం మండల తహసిల్దార్ కార్యాలయ సొంత భవనం నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు..

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటాలకు పాలాభిషేకం..



**కరీంనగర్ టౌన్, జూన్ 27 (జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ‘అన్న అక్క మెంటార్షిప్’ టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో నిర్వహించిన నాలుగు రోజుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది.శిక్షణ చివరి రోజు బీఎస్సీ బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫిషరీస్, క్రాప్ ప్రొడక్షన్ విభాగాల ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు.ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, శిక్షణ పొందిన విద్యార్థులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తూ మార్గదర్శకులుగా వ్యవహరించా లని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాధిపతి, నోడల్ అధికారి ఎం. ఆంజనేయులు, పి. శ్రీనివాస్, ఎం. కృష్ణవేణి, తేజస్విని తదితరులు ఏఐ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డునో బోర్డు, ఎమర్జింగ్ టెక్నాల జీస్‌తో పాటు సాంకేతికతను సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించే విధానా లపై విద్యార్థులకు శిక్షణ అందించారు. కళాశాల నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ, శిక్షణ పొందిన ఐదో సెమిస్టర్ విద్యార్థులు జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 30 గంటలపాటు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త హర్ జ్యోత్ కౌర్, అటానమస్ సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, శిక్షకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు, కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందించడంలో కళాశాల విద్యార్థులు కీలక పాత్ర పోషించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




## ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

**జగిత్యాల బ్యూరో జూన్ 28 (జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈరోజు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అత్యవసర సమావేశం ఆదివారం తిరుకోల శ్యాంసుందర్ అధ్యక్షతన నిర్వహించడమయినది.
ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ
గత విద్యా సంవత్సరం, జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలోని మండలాల్లో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులను, నిబంధనలకు విరుద్ధంగా, జగిత్యాల పట్టణంలో పైరవీ మరియు పలుకుబడి సర్దుబాట్లు చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఉపాధ్యాయుల సర్దుబాటు, ఈ నెల 30వ తారీఖున ఉన్న సంఖ్య ఆధారంగా నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారి కెలవత్ రాము ప్రాతినిధ్యం చేసియున్నాము. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న, ఉపాధ్యాయుల సర్దుబాటును జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం నిర్వహించవలసి ఉంది. ఈ జీవో ప్రకారం సర్ ప్లస్ ఉపాధ్యాయులను, మొదట వారు పని చేస్తున్న కాంప్లెక్స్ పరిధిలో సర్దుబాటు చేయవలసి ఉంటుంది. ఆ తదుపరి మండలంలో, మండలంలో సర్దుబాటు అనంతరం, మిగులు ఉన్న ఉపాధ్యాయులను పక్క మండలాలకు సర్దుబాటు చేయవలసి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం ఏలాంటి పక్షపాత వైఖరి, అవినీతి, అక్రమాలు, పలుకుబడి-పైరవీలు లేకుండా జీవో ఎంఎస్ నెంబర్ 25 మేరకు పారదర్శకంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని, లేనియెడల ఉద్యమ కార్యాచరణ ప్రకటించవలసి ఉంటుందని,జగిత్యాల జిల్లా విద్యాశాఖకు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జగిత్యాల జిల్లా నాయకులు తిరికోవెల శ్యాంసుందర్, కొక్కుల రామచంద్రం, దాశెట్టి రవీందర్ రెడ్డి, అంబటి భూమేశ్వర్, ఎడ్ల గోవర్ధన్, గట్ల సంతోష్ కుమార్, ఎన్నం రామ్ రెడ్డి,బోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### గన్నేరువరం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి

**గన్నేరువరం, జూన్ 28 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని ఎంపీడీవో ఏ.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పోలియో దినం సందర్భంగా ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. రెండు చుక్కలు చిన్నారి జీవితానికి రక్షణ కవచం అని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి,డాక్టర్ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, అంగన్వాడీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**రుద్రంగి జూన్ 28 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని పల్లె దవకాణాల్లో పల్స్ పొలియో కార్యక్రమాన్నీ నిర్వహించారు.మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ పాల్గొని ఫోలియో చుక్కల కార్యక్రమాన్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...5 సంవత్సరల లోపు పిల్లలందరికి తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.మీరు వేయించే రెండు పోలియో చుక్కలు మీ పిల్లల సంపూర్ణ ఆరోగ్యనికి వెలుగు దివ్వెలని అన్నారు.పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని అలాగే పోలియో మహమ్మరిని దేశం నుండి తరిమేయలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఎస్సీ వర్గాలకు స్మశాన వాటిక కరువు..

## మృతదేహాల అంత్యక్రియలకు తీవ్ర ఇబ్బందులు

❍మాల, మాదిగ, గోసంగి కులాలకు ప్రత్యేక స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బందెల ధర్మపురి డిమాండ్

**సిరికొండ జూన్ 28 (జనం సాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలో నివసిస్తున్న ఎస్సీ వర్గాలకు చెందిన మాల, మాదిగ, గోసంగి కులాల ప్రజలు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా సిరికొండ మండల అధ్యక్షుడు బందెల ధర్మపురి ఆవేదన వ్యక్తం చేశారు.
మండల కేంద్రంలో ఎస్సీ వర్గాలకు ప్రత్యేకంగా కేటాయించిన స్మశాన స్థలం లేకపోవడంతో మృతదేహాల అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ఒక వ్యక్తి మరణించిన సమయంలో కుటుంబ సభ్యులు దుఃఖంలో ఉండగా, అంత్యక్రియల కోసం స్థలం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమని పేర్కొన్నారు.ప్రతి మనిషికి జీవితం చివరి దశలో గౌరవప్రదమైన అంత్యక్రియలు జరగడం ప్రాథమిక హక్కు అని, అయితే సిరికొండలోని ఎస్సీ వర్గాల ప్రజలు ఈ కనీస సౌకర్యానికి కూడా నోచుకోకపోవడం విచారకరమని అన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి మాల, మాదిగ, గోసంగి కులాల కోసం ప్రత్యేక స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే స్మశాన వాటిక వద్ద రహదారి, తాగునీటి సౌకర్యం, విద్యుత్, షెడ్ వంటి మౌలిక



వసతులు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించి ఎస్సీ వర్గాల ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## పోలియో రహిత సమాజ స్థాపన కృషి చేయాలి

**చొప్పదండి, జూన్ 28 (జనం సాక్షి):**
అప్పుడే పుట్టిన పిల్లనుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు తల్లిదండ్రులు పోలియో చుక్కలను వేపించి పోలియో రహిత సమాజ స్థాపన కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా -శ్రీనివాస్ పేర్కొన్నారు. చొప్పదండి పట్టణం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. “నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన 8 సెంటర్లను సందర్శించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన,మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, హెల్త్ సూపర్వైజర్, ఆశా వర్కర్లు ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని రైతుల పూజలు

**చొప్పదండి, జూన్ 28 (జనంసాక్షి):**
చొప్పదండి శివకేశవ రైతు మిత్ర సంఘం అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని రైతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా వానలు లేకపోవడంతో పంటలు పండించే పరిస్థితులు కనబడడం లేదని, గ్రామంలో ఉన్న దేవాలయాలలో విగ్రహాలకు జలాభిషేకం చేస్తే వరుణ దేవుడు కరుణించి పరీక్షలు కురుస్తాయని ఆశతో ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో పెద్ది రవి, బండారి రాయుడు, అమరగొండ తిరుపతి, రామ్ లక్ష్మణ్, పిట్టల తిరుపతి, బండారి తిరుపతి, పిట్టల నరసయ్య, బండారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# 19వ డివిజన్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం ?

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి: కార్పొరేటర్ మాధవి-కృష్ణ గౌడ్

**కరీంనగర్ కల్చరల్, జూన్ 28, ( జనం సాక్షి)**
పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 19వ డివిజన్‌లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేసి కార్యక్రమాన్ని 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి?కృష్ణ గౌడ్ ప్రారంభించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యం కావాలని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమీప పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు. 19వ డివిజన్ పరిధిలోని షేక్ ఖాన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు వ్యాక్సిన్ అందించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, ఒక్క చిన్నారి కూడా మిగలకుండా అందరికీ వ్యాక్సిన్ అందేలా తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు.




## నిండు ప్రాణానికి రెండు చుక్కలు రెండు పోలియో చుక్కలు..

**రాయికల్ జనంసాక్షి :**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని గడికోట ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆశా వర్కర్స్ సుజాత మరియు కవిత ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిండు ప్రాణానికి రెండు చుక్కలు “” రెండు పోలియో చుక్కలు అనేది పిల్లలను ప్రాణాంతకమైన పోలియో వ్యాధి నుంచి, దాని వల్ల వచ్చే జీవితకాల అంగవైకల్యం నుంచి రక్షించడానికి ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన నినాదం.. పల్స్ పోలియో యొక్క ప్రాముఖ్యత మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వయస్సు పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. ఈ రెండు చుక్కలు పిల్లల భవిష్యత్తును ఆరోగ్యంగా మారుస్తాయి. ఇట్టి కార్యక్రమంలో ఎనిమిదో వార్డ్ మెంబర్ రాజకుమార్, గ్రామ నాయకులు నాగభూషణం ఆశా వర్కర్స్, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు



**భిక్కనూరు జూన్ 28 (జనంసాక్షి):**
పోలియో నిర్మలకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామేశ్వర పల్లి గ్రామంలో పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అని,దీనిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో ఎంతో అవసరమని పేర్కొన్నారు, చిన్నారులకు 0-5 సంవత్సరాల కలిగిన చిన్నారులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నది అని తెలిపారు, పల్స్ పోలియో రెండు చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు, ప్రజలు, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చేపూరి రాణి రాజు,ఉపసర్పంచ్ వినోద్ కుమార్ గౌడ్, సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, తక్కల రవీందర్ రెడ్డి, విడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి,పనస రాజు, ఏ.ఎన్.ఎం మాధవి,ఆశ కార్యకర్తలు చిన్నారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రత్యేక అధికారి డా. వెంకటరమణ"



**కామారెడ్డి ప్రతినిధి జూన్28 (జనంసాక్షి)** జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ డా. వెంకటరమణ గారు ఆదివారం కామారెడ్డి జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా బికనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో బూత్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వెంకటరమణ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పోలియో చుక్కలకు అర్హులైన ఐదేళ్లలోపు మొత్తం 1,03,678 మంది చిన్నారులు ఉన్నారని, వారందరికీ 100 శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం ఆరోగ్య శాఖ మనందరి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఎం.పీ.హెచ్.ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి గారు మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని అలాగే రెండవ, మూడవ రోజు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోయారా అని ఆరా తీసి ఎవరైనా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉంటే పోలియో రెండు చుక్కలు వేసి అనంతరం ప్రతి ఇంటికి ఎక్స్ (చీ) పి (ఖ) మార్క్ తప్పకుండా వేయాలని ఆదేశించారు. అలాగే ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలు, మైగ్రేషన్ ప్రజలు, ప్రాజెక్టులు లాంటి ప్రత్యేక ప్రాంతాలను సందర్శించి అక్కడ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారా లేరా కనుగొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయాల్సిందిగా ఆదేశించారు. మరియు పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్ కుమార్,చలపతి,వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైమాస్ లైట్లు ప్రారంభం

**చొప్పదండి, జూన్ 28 (జనం సాక్షి ) :** మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన హైమాస్టైట్లను సర్పంచ్ లింగాల ఆనంద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిధుల నుండి మంజూరు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అత్యధిక నిధులు మంజూరు చేయిస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని, మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందడం నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గడుగు రాజేశం, మండల మల్లేశం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోలపురి శ్రీకాంత్, కుల పెద్దలు మండల తిరుపతి, మండల మునీందర్, నిమ్మనవేని రాయమల్లు, సర్వయ్య, మండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలంటూ రైతుల ధర్నా



**ఆర్మూర్,జూన్ 28(జనంసాక్షి):** ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్ గ్రామ రైతులు యూరియా ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్న కారణంగా సొసైటీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.యూరియా యాప్ ను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సొసైటీలో తగినంత యూరియా నిల్వలు ఉంచి వెంటనే రైతులకు పంపిణీ చేయాలన్నారు.వర్ష కాల సాగు పనులు కీలక దశలో ఉండగా యూరియా అందుబాటులో లేకపోవడంతో పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులకు ముందుగా యూరియాను అందించి అనంతరం మండల రైతులపై దృష్టి పెట్టాలన్నారు. యూరియా సరిగా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పట్టా పాస్ పుస్తకం ప్రకారం ఎంత యూరియా వస్తుందో అది సత్వరమే అందించాలని కోరారు. చదువురాని రైతుల పరిస్థితి యూరియా ఆప్ తో అగమ్య గోచరంగా తయారైందన్నారు. అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరతను నివారించాలన్నారు. యూరియా పంపిణీకి సర్వర్ సమస్య ప్రధాన కారణం.

**- గోవింద్ పెట్ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్..**

గోవింద్‌పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో యూరియా యాప్ లో సర్వర్ సమస్య తలెత్తడంతో పంపిణీలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సొసైటీలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని బంటు మహిపాల్ పేర్కొన్నారు. సర్వర్ సమస్య త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

## పల్స్ పోలియో కార్యక్రమం



**ఇల్లంతకుంట జూన్ 28(జనంసాక్షి)** ఆదివారం రోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో నివారణ కోసం రెండు చుక్కల మందునువైద్య సిబ్బంది అందించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలోని సర్పంచులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఇందులో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## అదనపు కలెక్టర్ భుజంగరావు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 28: జనంసాక్షి** ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. 0 నుంచి 5 సంవత్స రాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పడగల్ మాజీ సర్పంచ్ కు కుల బహిష్కరణ

- వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం
- జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలి



**ఆర్మూర్, జూన్ 28 (జనంసాక్షి):** వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంద రాజేశ్వర్ కు గ్రామ కులస్తులు గత 20 నెలలుగా కుల బహిష్కరణ చేశారని పేర్కొంటూ వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. 40 సంవత్సరాల క్రితం మా చిన్న నాన్న దత్తత తీసుకున్నాడని చెప్పాడు. 2012లో కులంలోని పెద్దమనుషుల సమక్షంలో పాలు బాగం రాసిచ్చాడన్నారు. 2023లో మా చిన్నాన్న అనారోగ్యం కారణంగా మరణించాడు.మరణించిన ఖర్చులు, బాకీ రూ. రెండు లక్షల 50 వేలు నేనే భరించానని తెలిపారు. మా చిన్నమ్మ ఆస్తులన్నీ అమ్మేసుకొని వెళ్తానని గొడవ చేసిందని చెప్పాడు.మోర్తాడ్, మా కుటుంబ సభ్యుల సమక్షంలో గొడవ సద్దుమనెందుకు ఒప్పందం కుదరచారని చెప్పారు.మూడు తులాల బంగారం, లక్ష రూపాయలు ఇవ్వాలని అందరి సమక్షంలో చెప్పగా దానికి నేను అంగీకరించానన్నాడు. లక్ష రూపాయలు ముందస్తుగా మంద ప్రభాకర్ అనే వ్యక్తితో మా చిన్నమ్మ కి పంపించానని చెప్పాడు.పై విషయాలకు అంగీకరించిన చిన్నమ్మ తదుపరి కుటుంబ సభ్యుల మాటలను ఖాదర్ చేయకుండా గ్రామ కుల సంఘంలో ఫిర్యాదు చేసిందని చెప్పాడు. అనంతరం కులస్తులందరూ సుమారు 20 నెలలుగా నన్ను కుల బహిష్కరణ చేసినట్లు వివరించాడు. కులంలోని సభ్యులు ఎవరు కూడా మాట్లాడడం లేదని, పెళ్లిలకు పేరంటాలకు చెప్పకుండా మానసికంగా బాధిస్తున్నారని చెప్పాడు.మా కుటుంబ సభ్యులతో మాట్లాడిన వారికి 5000 రూపాయల జరిమానా విధిస్తున్నట్లు కుల సంఘంలో తీర్పు చెప్పినట్లు చెప్పాడు. మాపై కులస్తులు కక్షగట్టి కుల బహిష్కరణ చేశారని వేల్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై జిల్లా పోలీసులు, జిల్లా కలెక్టర్ స్పందించి కుల బహిష్కరణ ఎత్తివేసే విధంగా న్యాయం చేయాలని కోరాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వేల్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నాడు.

# పూసల కులం ఉన్నత చదువుల్లో,రాజకీయంగా ఎదగాలి

**○పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసాల.. ○ పూసల సంఘం జిల్లా అధ్యక్షులుగా అవాల శ్రీధర్..**

**ఆర్మూర్ జూన్ 28 (జనంసాక్షి):**
పూసల సంఘ కులం ఉన్నత చదువుల్లో రాణించి, రాజకీయంగా చైతన్యవంతం కావాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పూశాల పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్మూర్ పట్టణంలోని మిలన్ ఫంక్షన్ హాల్లో పూసల సంఘం జిల్లా ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూసల సంఘం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పూసల సంఘం సభ్యులు రాజకీయంగా రాణించాలన్నారు. పూసల సంఘం రిజర్వేషన్ డి లో ఉండడంతో అనగదొక్కే ప్రయత్నం జరిగిందన్నారు. పూసల సంఘం అందరి సహాయ సహకారాలతో రాజకీయ లాబీయింగ్ చేసి రిజర్వేషన్ ఏ లోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా పూసల కుల సంఘ సభ్యులు పదోన్నతులు పొంది లబ్ధి పొందారున్నారు. రాబోయే రోజుల్లో పూసల కుల సభ్యులు పిల్లలను ఉన్నత చదువులు చదివించే ఉజ్వల భవిష్యత్తును అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్నీరు సతీష్, రాష్ట్ర కోశాధికారి



కంచి మధుసూదన్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోళ్ల వినోద్ , పూసాల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు సుంకరి రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

**పూసల సంఘం నూతన జిల్లా అధ్యక్షులుగా ఆవాల శ్రీధర్**
నిజామాబాద్ జిల్లా పూసల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆవాల శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూల శ్రీనివాస్ పూసాల ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఆవాల శ్రీధర్, అధ్యక్షులుగా పోషెట్టి సాయిలు,మహిళ కార్యదర్శిగా కళావతి,ప్రధాన కార్యదర్శిగా మద్ది మేని అర్జున్, కోశాధికారిగా పగడపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా మర్రి ప్రదీప్, జిల్లా మహిళా కార్యదర్శిగా ముద్ర కోళ్ల లలిత,నూతనంగా ఎన్నికైన సభ్యులను ప్రశంసా పత్రము, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ లలిత చిట్టిబాబు

**కామారెడ్డి ప్రతినిధిజూన్ 28 ( జనం సాక్షి)**
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొత్తపల్లి లలిత మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు భవ్య, శైలజ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి ప్రతినిధిజూన్ 28 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులెవరూ తమ చిన్నారులను ఈ కార్యక్రమానికి దూరం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, లేదా పోలియో బూత్‌లకు తీసుకువచ్చి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్స్ గేరుగంటి లక్ష్మి నారాయణ, కో ఆప్షన్ మెంబర్ ముబాషీర్ అలీ ,ఒఇ వేణు ప్రసాద్, ఓఖీూ బిందు,ఆఓఊూ వెంకట్, చలపతి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు - ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషి**

**సిరికొండ జూన్ 28 (జనంసాక్షి):**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలంలోని గడ్కోలు, కొండాపూర్, న్యావనంది, హుస్సేన్ నగర్, తాళ్ల రామడుగు, మైలారం, కుర్దుల్‌పేట్, కొండూరు తదితర గ్రామాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గడ్కోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ లతా శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగింది. పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే మండలంలోని ఇతర గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇంటింటికి వెళ్లి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించడంతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, ఆరోగ్య సిబ్బంది కృషితో మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.



## 94.4 శాతం పూర్తయిన పల్స్ పోలియో

**పెద్ద కొడప్గల్ జూన్ 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యుడు ఉమాకాంత్, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుడు ఉమాకాంత్ మాట్లాడుతూ... ఆసుపత్రి పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, సాయంత్రం వరకు 94.4 శాతం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమానికి హాజరు కాని చిన్నారులకు రేపు (సోమవారం) వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రావుట్లలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం**

**రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ**

**సిరికొండ జూన్ 28 (జనం సాక్షి):**
రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 2 లక్షల విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు విజయకు రూ. 60,000, బాజిరెడ్డి ప్రవీణ్‌కు రూ. 60,000, జంగిటి బాబాయికి రూ. 42,000, జంగిటి సుమన్‌కు రూ. 19,000, తక్కాయి స్వరూపకు రూ. 17,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలిచి



అవసరమైన సహాయాన్ని అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమకు అందిన ఆర్థిక సాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడ్కోల్ గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక

**సిరికొండ జూన్ 28 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కమిటీ అధ్యక్షుడిగా కామారెడ్డి సంతోష్, ఉపాధ్యక్షుడిగా గొల్ల రాములు, క్యాషియర్‌గా భూషణ్ రెడ్డి, సలహాదారుడిగా గ సర్పంచ్ పోషన్న ను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజా సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, విద్య, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గడ్కోల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అధ్యక్షుడు కామారెడ్డి సంతోష్ తెలిపారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన ప్రతినిధులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## “ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు - మనందరి బాధ్యత”

**భీంగల్ (జనంసాక్షి):**
భీంగల్ పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని భీమల్ మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి స్వామి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజయ్ పవర్. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ 0–5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని. మనము వేయించే రెండు చుక్కలు పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంచి జీవితంలో అంగవైకల్యం రాకుండా కాపాడుతుంది. పిల్లలకు బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అందరికీ తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తును కాపాడాలని కోరారు. “ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ? మనందరి బాధ్యత” అని ఆమె పిలుపునిచ్చారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ గంగారెడ్డి

**కమ్మర్పల్లి జూన్ 28(జనంసాక్షి)**
చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన హాసకొత్తూరు సర్పంచ్ నలిమేలా రేవతి గంగారెడ్డి ఆదివారం రోజున పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గంగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన పిల్లలు నుండి 5 సంవత్సరల వరకు తప్పకుండ పోలియో చుక్కలను తల్లి తండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు వేయించాలని సూచించారు.రెండు చుక్కలు జీవితానికి రక్షణ.పోలియోరహిత గ్రామంగా హసకోత్తూర్ గ్రామాన్ని తీర్చిదిద్దుదామని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,హెల్త్ అసిస్టెంట్ పవన్,వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, ఎఎన్ఎం సుజాత ,మమత, ఆశా వర్కర్లు హేమలత,సుజాత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్' ని పారదర్శకంగా నిర్వహించాలి

**సదాశివనగర్ జూన్28 (జనంసాక్షి)**
సర్ కార్యక్రమాన్ని గ్రామస్థాయి అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఆదివారం ఉమ్మడి సదాశివరావు మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అధికారులకు సూచించారు. భూంపల్లి గ్రామంలో సర్ కార్యక్రమం ఎస్సీ కాలనీలో గ్రామ జిపిఓ శ్రీనివాస్ ఇతర సిబ్బంది చేపడుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన మాజీ జెడ్పిటిసి ఇటు అధికారులతో అటు ప్రజలతో కొద్దిసేపు మాట్లాడారు. సర్ కార్యక్రమంలో మీకు అందజేస్తున్న దరఖాస్తులను పూర్తి చేయాలని అలాగే ఉద్యోగరీత్యా మీ పిల్లలు ఇక్కడ లేకపోయినా వారి వివరాలను నమోదు చేసి అధికారులకు అందజేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అందుకు అధికారులు కూడా సహకరించాలన్నారు. గతంలో గ్రామంలో చాలా మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయాయని వాటిని కూడా జాబిలో పొందుపరిచే విధంగా చూడాలని సూచించారు. గ్రామాల నుండి బ్రతుకుతెరువు కోసం పట్టణాలకు వలసగా వెళ్లిన కుటుంబాలను గుర్తించి వారి వివరాలను కూడా సేకరించాలని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు కూడా సహకరించాలని 18 సంవత్సరాల నుండి పిల్లలు ఉంటే పామ్ నెంబర్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంట మండల ఎస్సీ సెల్ నాయకుడు నరసాపురం లింగం, గద్దల రాజయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**సదాశివనగర్ జూన్28 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నిరోధక రెండు చుక్కలను వేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, “నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదంతో ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. సాధారణ టీకాలు ఇప్పటికే వేయించిన పిల్లలకు కూడా పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# కమ్మర్పల్లి లో మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలు

**కమ్మర్పల్లి జూన్ 28(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ 1921 జూన్ 28న జన్మించిన పీవీ నరసింహారావు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ,నాగపూర్ విశ్వవిద్యాలయం చదువుకొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా కేంద్ర విదేశాంగ మంత్రి గా హోం శాఖ,రక్షణ శాఖ,మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసి ప్రధాని మంత్రి స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి పీవీ నర్సింహ రావు అని అన్నారు. న్యాయవాదిగా రాజనీతజ్ఞుడు అయిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని కొనియాడారు. 1991 లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం అనంతరం దేశ ఆర్థిక పరిస్థితి చక్కదిద్దడంలో ఆయన చేసిన సేవ మరువలేనిదని గుర్తు చేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కురి దేవేందర్, తిప్పిరెడ్డి శ్రీనివాస్,బోనగిరి లక్ష్మణ్, గణేష్,నరేష్,భూచ్చి మలయ్య, జగదీష్,సాదుల్లా,రాకేష్,ఫారూఖ్, క్రాంతి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో నిర్మూలనకు మరో అడుగు..

## సిరికొండ మండలంలో పల్స్ పోలియో విజయవంతం

**సిరికొండ జూన్ 28 (జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిరికొండ మండలంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జననం నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందును అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి చిన్నారులకు చుక్కలు వేయించారు. చిన్న వాల్గోట్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న, అంగన్‌వాడీ టీచర్ విజయలత పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. సర్పల్లి తండాలో ఆశా వర్కర్ సుజాత, సూపర్‌వైజర్ నిర్మల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన చిన్నారులందరికీ పోలియో మందును అందించారు. అలాగే సిరికొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ను డాక్టర్ అరవింద్, డాక్టర్ ప్రణవి సందర్శించి కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో అనేది చిన్నారుల నరాల వ్యవస్థను ప్రభావితం చేసి శాశ్వత వికలాంగత్వానికి దారితీసే ప్రమాదకరమైన వ్యాధి అని తెలిపారు. వ్యాధి నివారణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా సమాజాన్ని పోలియో రహితంగా ఉంచవచ్చని పేర్కొన్నారు.
మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.
పిల్లలు సాధారణ టీకాలు తీసుకున్నప్పటికీ ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో రెండు చుక్కల మందు వేయించడం అత్యంత అవసరమని వైద్య అధికారులు తెలిపారు. చిన్నారుల ఆరోగ్య రక్షణతో పాటు పోలియో నిర్మూలన లక్ష్య



సాధనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా స్పందించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి

- బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష
- నేడు బీసీల ఆత్మీయ సమావేశం
- హాజరుకానున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) :
రాష్ట్రంలో, దేశంలో వెనుకబడిన తరగతుల హక్కుల సాధన కోసం బహుజన వర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు.జూన్ 29న ఉదయం 11 గంటలకు పెద్దపల్లిలోని ఆర్యవైశ్య భవనంలో బీసీల ఆత్మీయ సమావేశం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో బీసీల పక్షాన పోరాడుతున్న ప్రముఖ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ దేశ జనాభాలో 65 శాతం ఉన్న బీసీలు,ఏ రాజకీయ పార్టీలో ఉన్నా సరైన ప్రాధాన్యత దక్కక చిన్నచూపుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మనం మన హక్కుల కోసం,రిజర్వేషన్ల సమర్థవంతమైన అమలు కోసం, విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాల కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు ఉన్నట్లుగా బీసీలకు రక్షణ కల్పించే చట్టాలు లేకపోవడం వల్ల,అగ్రవర్ణాల దాడులు మరియు అగాయిత్యాలు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్,నల్గొండ వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు.రేపటి సమావేశానికి బీసీ బిడ్డలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి,తమ ప్రాంత సమస్యలను జాజుల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని ఉష కోరారు. జాతీయ స్థాయిలో ఈ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేలా ఆయన ద్వారా చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశం ఒక వేదిక కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,ముఖ్య నాయకులు బిక్షపతి, కె.రమేష్,కలవేణి రవి,ఆసరి రాజయ్య, అబ్దుల్ మాలిక్,శ్రావణ్,అజీమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కల మద్దికుంట లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) :
తురకల మద్దికుంట గ్రామపంచాయతీ కార్యాలయం లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.తుకల మద్దికుంట,గొల్లపల్లి ప్రజలు 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.
ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని గ్రామంలోని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య,ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి, వార్డు సభ్యులు, ప్రభాకర్,కొండ సరిత -రమేష్ ,వేల్పుల శ్రీను,అశోక్,ఏఎన్ఎంలు,ఆశలు వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ

- ప్రతి తల్లి తండ్రి 0-5 ఐదు సంవత్సరాల పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలి
- చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ

పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యాధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్ పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రవేశాలకు

# దరఖాస్తుల ఆహ్వానం

- అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. భాస్కర్

పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) :
2026-27 విద్యా సంవత్సరానికి గాను కరీంనగర్లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం,10వ తరగతి తెలుగు మీడియం) ప్రవేశానికి అర్హత గల అంధ బాలబాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన దరఖాస్తుదారులు 06 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, ఉత్తర తెలంగాణ కు చెందిన అంధ బాలబాలికలు మాత్రమే ప్రవేశానికి అర్హులని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన వారికి ప్రవేశంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఈ పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, పాదరక్షలు, వసతి గృహ సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవడానికి సదరం,డిజబిలిటీ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో కూడిన దరఖాస్తులను ప్రిన్సిపాల్, ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, మల్యాలపూర్ రోడ్, శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, విజయపురి కాలనీ, కరీంనగర్ వారి కార్యాలయంలో సమర్పించాలని,మరిన్ని వివరాలకు కార్యాలయ పనివేళల్లో 9701190127,9440338424 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో తెలిపారు.



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో పి.వి నరసింహా రావు జయంతి వేడుకలు

సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :
ప్రభుత్వ విప్ విజ్జన్న ఆదేశాల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో,స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద పి వి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నయక్ దామోదర్ రావు మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం నుండి తొలి ప్రధాని పి వి ఆర్థిక సంస్కరణల గొప్ప వ్యక్తిగా,17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహు భాష ప్రజ్ఞాశాలుడు. నవోదయం పాఠశాల రూపకర్త, భారత దేశం ఆర్థికంగా వెనుకబడితే విదేశాల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి తీసుకొచ్చిన అపర చాణిక్యుడు మన పి వి నరసింహా రావు గారు అని అన్నారు. ఐదు సంవత్సరాలు భారతదేశానికి ప్రధానిగా సేవలు చేసిన మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రాములు,అమీరుశెట్టి రాయలింగం, తిరుపతి, కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి



సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :
మండలం లోని నర్సయ్యపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవ జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక





సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :
రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగిన, వార్షిక సర్వసభ్య సమావేశంలో నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ఏ. బుచ్చిరెడ్డి, అబ్దుల్ ఖాలిక్ ల ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ ఎన్నికల్లో క్లబ్ ఉపాధ్యక్షులుగా ఆకుల రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం. రవీందర్, గేమ్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా డి. రమేష్, ఆర్థిక కార్యదర్శిగా వై. శ్రీధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. రాజేంద్ర ప్రసాద్, డి. దామోదర్ రావు, వీ. రామ్మూర్తి, కే. మైసయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, వి లక్ష్మణ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు ఏ. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ సభ్యులకు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మాణం చేద్దాం

## - పల్స్ పోలియో చుక్కలను లాంఛనంగా ప్రారంభించిన అంతటి పుష్పలత, తిప్పరాజు రమేష్.

### పల్స్ పోలియోకు భారి స్పందన

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :**
పోలియో రహిత తెలంగాణ రాష్ట్ర సమాజాన్ని నిర్మాణం చేయడమే లక్ష్యంగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ వైస్,చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ఫర్హా థ్ పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని బస్టాండులో అంతటి పుష్పలత, కౌన్సిలర్ గాదాసు మంజుల, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ఫర్హత్ హాజరై లాంఛనంగా ప్రారంభించారు.శీ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలను వేశారు. మున్సిపల్ కార్యాలయంలో తిప్పరాజు రమేష్, సూపర్వైజర్ రోజా పోలియో చుక్కల కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారులకు ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని మూడు రోజులు నిర్వహిస్తున్నారని, చిన్నారులందరూ ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అంగవైకల్యం పెద్ద శాపంగా మారుతున్న నేటి తరుణంలో, పోలియో చుక్కలతో ఎలాంటి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని స్పష్టం చేశారు. 28, 29, 30, మూడు రోజులు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం క్షేత్రస్థాయిలో నడుస్తోందని, వైద్య సిబ్బంది బస్టాండ్ తో పాటు మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలియో రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మాణం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అంతటి పుష్పలత స్పష్టం చేశారు.ఏ ఒక్క చిన్నారి, చిన్నారులు తప్పిపోకుండా తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంది తీసుకుంటున్నట్లు, పిల్లల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా శీ నుండి ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.రెండు పోలియో చుక్కలు ప్రతి చిన్నారి చిన్నారుల భవిష్యత్తుకు నాంది పలుకుతాయని వారు స్పష్టం చేశారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ఫర్హత్, ఎమ్మెల్ హెచ్ పి,సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు సరస్వతి, రమాదేవితో పాటు ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్‌ను వీక్షించిన సుల్తానాబాద్ మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్ర ప్రసాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని మోడీ, ప్రతి నెలా 'మన్ కీ బాత్' ద్వారా దేశ ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమాజంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు, సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, యువత పాత్ర, మహిళా సాధికారత, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి అనేక అంశాలపై ప్రజలకు మార్గనిర్దేశం చేస్తున్నారన్నారు.మోడీ ఆలోచనలు దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ, ప్రతి భారతీయుడు దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు మన్ కీ బాత్ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ మండల కన్వీనర్ కొల్లూరి సంతోష్, కుమార్,మేకల కార్తీక్ యాదవ్,కోట నాగేశ్వర్, మెండే శంకరయ్య, బండారి లత, పెరక రమేష్,దాసరి వెంకటేష్,మల్కా భాగ్యలక్ష్మి,ఎనగందుల ఎల్లయ్య,జెట్టి శ్రీనివాస్, వలస సాయి, శేఖర్ మాస్టర్, భూషణవేణి మనోహర్,సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



### నేడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు చే,పెట్రోల్ బంక్ ప్రారంభం

#### - సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, భూర్గు సంతోష్

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి)** ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సుల్తానాబాద్ ఆధ్వర్యంలో, మండలంలోని నీరు కుల్ల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన పెట్రోల్ బంకును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నేడు ప్రారంభించనున్నట్లు సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో బూర్గు సంతోష్ తెలిపారు. సంఘ పరిధిలోని రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





## రిక్రియేషన్ క్లబ్ ఈసీ మెంబర్ గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఎన్నిక

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ క్లబ్ ఈజీ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం సుల్తానాబాద్ లోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జరిగిన ఎన్నికలలో రిక్రియేషన్ క్లబ్ కార్యనిర్వాహక సభ్యునిగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా సభ్యులందరి ఆమోదంతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రిక్రియేషన్ క్లబ్ సుల్తానాబాద్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైనదిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న క్లబ్ గా నిలిచిందన్నారు.ఈ యొక్క అవకాశం ఇచ్చిన సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.





## పెద్దమ్మతల్లి పట్నాల మహోత్సవం

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :**
మండలం లోని అల్లీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ తో పాటు, పలు గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ముదిరాజ్ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన భీమేశ్వర స్వామి ఆలయం

**వేములవాడ, జూన్ 28 (జనంసాక్షి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది.ఆదివారం సెలవు కావడంతో తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించడంతో పాటు రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య కల్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, కుంకుమ పూజలు తదితర సేవల్లో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులను, చిన్నపిల్లలను, వృద్ధులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కోడె మొక్కులు చెల్లించే భక్తులకు ఈవో ప్రత్యేక సూచనలు చేశారు. కోడెలపై పసుపు, కుంకుమ చల్లరాదని, వాటిలో ఉండే రసాయనాల (కెమికల్స్) వల్ల కోడెలకు చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే దారాలతో కట్టిన పూలదండలను కోడెల మెడలో వేయకూడదని, వాటిని తినిపించరాదని భక్తులకు సూచించారు.ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ దర్శనం సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టారు.

### భారీ వర్షం.. పత్తి రైతుల్లో చిగురించిన ఆశలు

#### - వేములవాడ పరిసరాల్లో సాయంత్రం దంచికొట్టిన వాన

**వేములవాడ, జూన్ 28 (జనంసాక్షి):**
దంచికొట్టిన వాన పత్తి రైతుల్లో చిగురించిన ఆశలు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న పత్తి రైతన్నలకు ఈ వర్షం తీవ్ర ఊరటనిచ్చింది. గత 20 రోజుల క్రితమే పొలాల్లో పత్తి గింజలు నాటినప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో మొలకలు వస్తాయో లేదోనని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉక్కపోత, ఎండల తీవ్రతకు విత్తనాలు ఎండిపోతాయేమోననే బెంగతో ఉన్న తరుణంలో సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అదును వర్షం పత్తి పంటకు ఎంతో మేలు చేస్తుందని, మొలకలు సజావుగా వస్తాయని ఆనందం వ్యక్తం చేస్తూ రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసింది.

### పోలియో చుక్కలు వేయించడం బాధ్యతగా తీసుకోవాలి..

#### - నగర మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 51వ డివిజన్ ఆశోక్‌నగర్ ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఆదివారం ఉదయం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకోవడానికి ఎక్కడ ఉన్నా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు.రెండు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆకారపు రేఖా మహేష్, వైద్యులు స్నేహాలత, మెప్మా సిఓ శ్వేత, ఆర్‌పిలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగలకు రాజ్యాధికారమే మాదిగ మహాశక్తి లక్ష్యం..

## - మాదిగలను ఎన్నికల సమయంలో కవచంగా వాడుతున్నారు..

## - మాదిగ మహా శక్తి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్..

**గోదావరిఖని, జనంసాక్షి:** మాదిగలకు రాజ్యాధికారమే మాదిగ మహాశక్తి లక్ష్యం..ఎన్నికల సమయంలో కవచంగా మాత్రమే వాడుకుంటున్నారని..రాజకీయ అధికారంలో మాత్రం మాదిగలపై జరుగుతున్న అణిచివేతపై తిరుగుబాటు చేద్దామని మాదిగ మహా శక్తి కోరు కమిటీ సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్ (వాసు) అన్నారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మాదిగ మహాశక్తి రామగుండం నియోజకవర్గ మాదిగల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ అధికారంలో న్యాయమైన వాటాకు డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో అధిక భాగంలో మాదిగ ప్రతినిధులు పోటీ చేసేందుకు అవకాశం కల్పించేందుకు ఐక్యతతో ముందుకు సాగుదాం అన్నారు.షెడ్యూల్డ్ కుల జనాభాలో మాదిగ సమాజం ఒక ముఖ్యమైన భాగంగా ఉందని,రాజకీయంగా ఉన్నత పదవులను పొందే విషయంలో మాదిగ జాతికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగ మహా శక్తి ద్వారా ఉద్యమ స్పూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంటులో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి మాదిగ సమాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటులో మాదిగలో గెలిచేదాక వదిలిపెట్టమన్నారు. మాదిగ సమాజిక వర్గం ఒకతాటిపై ఉండాలని మాన ఓటు మన మాదిగ కు వేయాలని సూచించారు. ఎవరైనా మాదిగలను విమర్శిస్తే ప్రతిఘటించాలని, మనకు గౌరవం లేని వాళ్లతో ఉండవద్దన్నారు.రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తున్న మాదిగ మహాశక్తికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు.మాదిగ మహాశక్తి నాయకులు మడిపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంజపురి పులిందర్, కార్పొరేటర్ కల్వకుర్ల దేవిడ్‌రాజ్, పెద్దెల్లి ప్రకాష్, న్యాతరి రాయమల్లు, బూడిద మహేందర్, జూల లింగయ్య, విజయ్‌కుమార్, పర్లపల్లి బాబు, పుట్ట సదానందం,రాజ్‌గోపాల్,భాగ్యలక్ష్మి,కనకం మహేందర్, కుక్క గంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూస్తాం..

## - కాంగ్రెస్ నాయకుల వెల్లడి..

గోదావరిఖని, జనంసాక్షి: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రామగుండం నియోజక వర్గ ఎంఎల్ఏ రాజ్‌ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఓటర్ ఆన్‌లైన్ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్‌లైన్ ప్రక్రియ సక్రమంగా జరుగుటానికి 40వ డివిజన్ కార్పొరేటర్ రాజేందర్, 38, 39, 40 డివిజన్‌ల సర్ ఇంచార్జ్, ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఓట్లు గల్లంతు అవుతూ ఓట్ చోరీకి గురి అవుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో తమ ఓటు తాము కాపాడుకోవడం ఓటర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్ ప్రక్రియ పై అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఓటరు ఓటు హక్కు ఓటరు జాబితా సవరణ సక్రమంగా జరగాలి అపుడే ప్రజా స్వామ్యం రక్షించబడుతుంది అని ఓట్ల సవరణ అవకతవకలు లేకుండా జరగాలి అని డివిజన్ ప్రజలు అవగాహన తో అర్హత ఉన్న ప్రతి ఓటరు తమ ఓటును కాపాడుకోవడం గురుతరమైన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఓటరు బీఎల్ఓ అంగన్వాడీ టీచర్లు అడిగిన వివరాలు సమగ్రంగా అర్థం చేసుకోవాలని అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరు, ఓటరు జాబితా లో ఉండేలా చూడాలి అని తెలిపారు.ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్థానిక డివిజన్ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలుపాలని కోరారు.తద్వారా సమస్య పరిష్కారం అవుతుందని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తి కలిగిన ఆయుధం అని, ఓటును కాపాడు కోవడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరుగా బాధ్యతగా భావించాలన్నారు.దొడ్డి దారిలో అధికారం లోకి రావాలి అని కోరుకునే వారికి బుద్ధి వచ్చేలా సర్ ప్రక్రియ సక్రమంగా జరగడం కోసం అందరూ అప్రమత్తంగా ఉండాలని వారన్నారు.అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహాయ పడుతారని పేర్కొన్నారు.





# సామ్రాజ్యవాద విధానాన్ని వ్యతిరేకిద్దాం..

## - సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల రాజారెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి:** సిపిఎం పెద్దపల్లి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం గోదావరిఖనిలో సీపీఎం కార్యాలయం శ్రామిక భవన్ ప్రారంభమయ్యాయి.క్లాసులను సిపిఎం సీనియర్ నాయకులు ప్రారంభించారు. ప్రపంచంలో అమెరికా పెత్తనం పెరిగిపోయిందని అన్నారు.ట్రంప్ మాట వినని దేశంపై దాడులు చేసి దారికి తెచ్చుకోవాలని చూస్తుందని అన్నారు.అందులో భాగంగా వెనుజుల, క్యూబా, ఇరాన్ తదితర దేశాలపై ఈ విధమైన దాడులు చేసి చివరికి వెనుజుల అధ్యక్షులు తన భార్యను కిడ్నప్ చేసి అమెరికాలో దాచిపెట్టాడని అన్నారు.ఇతర దేశాల్లో ఉన్న ఆయిల్ సంపదను దోచుకోవడానికి ట్రంపు ఈ విధమైన దాడులు, కుట్రలు చేస్తున్నాడని అన్నారు.ట్రంపు విధానాలు, సామ్రాజ్యవాద విధానాలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అన్నారు.అదే విదంగా ట్రంప్ విధానాలు ప్రపంచం దేశాలు వ్యతిరేకిస్తుంటే భారత ప్రధాని మోడీ మాత్రం నోరు మేదపకపోవడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు.దీంతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ పాలనా గాలికి వదిలేసి దేశ ప్రజలను మతాల వారీగా విభజిస్తూ మతోన్మాద ఘర్షణలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే దేశంలోని ప్రజలు వాస్తవాలు గమనించి మోడీ విధానాలు వ్యతిరేకించాలని అన్నారు.దేశ రాజకీయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ సీపీఎం కార్యకర్తలు రాజకీయంగా సైద్ధాంతికంగా అవగాహన పెంచుకోవడానికి ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. రాబోవు రోజుల్లో దేశ ప్రజలు, కార్మికులు, కర్షకులు, అన్నితరగతుల వారు ఎదుర్కొనే సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి, మెండే శ్రీనివాస్, కొమురయ్య, జ్యోతి, గణేష్,శైలజ, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ..

## - మొదటి సంవత్సరం అడ్మిషన్ ఫీజు చివరి తేదీ 7..



గోదావరిఖని, జనంసాక్షి: స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను బీఏ., బికాం., బీఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఇంటర్మీడియెట్, ఐటీఐ, డిప్లమో 10+2 పాస్ అయిన వారు, ఓపెన్ ఇంటర్మీడియెట్ పాస్ అయిన నేరుగా అడ్మిషన్ పొందవచ్చని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జైకిషన్ ఓజా ఒక ప్రకటనలో తెలిపారు.అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేదీ:07.08.2026 అని అన్నారు.ఫీజును టీఏస్ ఆన్‌లైన్-మీ సేవా కేంద్రాలలో చెల్లించాలని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7382929655లో సంప్రదించాలని వారు సూచించారు.